విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10, నవంబర్ 2023

కరువు మండలాలుగా ప్రకటించకపోతే..!

జాతీయ రహదారులను దిగ్బంధిస్తాం
ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర–డోన్: డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించకపోతే రైతులను పార్టీలకతీతంగా ఏకం చేసి జాతీయ రహదారుల దిగ్బంధం చేస్తామని సీపీఐ నేతలు స్పష్టం చేశారు.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, సిపిఐ డోన్ మండల కార్యదర్శి ఎస్.పులి శేఖర్, పట్టణ కార్యదర్శి బి.నారాయణ కలిసి మంత్రికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా జిల్లా లో కరువు చాయలు అలుముకున్నాయన్నారు.రైతులు పంటల సాగుకోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉందన్నారు.డోన్ నియోజకవర్గం ఎలాంటి నీటిపారుదల లేని ప్రాంతం కావడంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు సాగుచేసిన వేరుశనగ, ఆముదం, పత్తి, టమోటా పంటలు పూర్తిగా చేతికి రాలేదన్నారు. డోన్ 24 వేల హెక్టార్లు,21 వేల హెక్టార్లు పంటలు సాగు చేశారన్నారు.దీంతో రైతులకు పెట్టిన పెట్టుబడులు రాక ఇప్పటికే వలస బాట పట్టారన్నారు. వ్యవసాయ అధికారులు కరువు మండలాలను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వేదిక పంపితే..రాష్ట్ర ప్రభుత్వ కేవలం కొన్ని మండలాలని కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకుందన్నారు. అధికంగా నష్టపోయిన మండలాల్లో కరువు ప్రకటించకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. సీఎం జగన్‌రెడ్డి పేరుకే 77 చెరువులు నింపామని పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆర్భాటాలు చేశాడే తప్పా క్షేత్రస్థాయిలో అమలు కాలేదఅన్నారు. పెండింగ్‌లో ఉన్న చెరువులను పూర్తి చేసి హంద్రీనీవా ద్వారా నీరందించాలని కోరారు. ఈనెల 20 లోగా డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని డిమాండ్ చేశారు. లేకపోతే రైతుతో కలిసివచ్చే పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.అవసరమైతే జాతీయ

రహదారులను నిర్బంధిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోమని వెల్లడించారు. ప్రతి రైతుకు ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పశువులకు పశుగ్రాసం అందించాలన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ తగిన మూల్యం చెల్లించవలసి ఉంటుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మంత్రికి వినతిపత్రం సమర్పించారు.

కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి బాటలో ముందుకు సాగుదాం ..!

విశాలాంధ్ర– ఆత్మకూరు రూరల్ : భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ మొదటి తరం నాయకులలో ప్రథముడైన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చూపిన బాటలో ముందుకు సాగాలని సీపీఐ తాలూకా కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సభ ఆత్మకూరు గౌడ్ సెంటర్లో జరిగింది. అనంతరం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మొదటి తరం నాయకుల్లో ప్రథముడైన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి తన జీవితం మొత్తం ప్రజా శ్రేయస్సు కోసమే అంకితం చేసిన ఆదర్శమూర్తి అన్నారు. ఉమ్మడి నంది కొట్కూరు నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన మహా నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అన్నారు. ఆత్మకూరు, నందికొట్కూరు ప్రాంతంలో నీటి నీటిపారుదలపై సంగ మేశ్వరం ప్రాంతంలో సిద్దేశ్వర అలుగు నిర్మాణం చేపట్టాలని శాసనసభలో వాదించి అంగీకారం పొందిన నాయకుడని గుర్తు చేశారు. మహనీయుని బాటలో నేటితరం కార్మికులు, కర్షకులు, మహిళలు నడవాలని సూచించారు. చంద్ర పుల్లారెడ్డి ఎన్నికల సందర్భంలో కార్యకర్తగాపనిచేసిన ప్రజానాట్యమండలి ఆత్మకూరు ప్రాంత నాయకులు షేక్ ఇమామ్, పాములపాడు మండల సహాయ కార్యదర్శి ప్రతాప్, మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు స్వాతి, తాలూకా అధ్యక్షురాలు మూర్తి జాబి, సహాయ కార్యదర్శి ప్రశాంతకుమారి, ఏఐటీయూసీ నాయకులు చాంద్ భాషా,లల్లు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, చంద్రశేఖర్, మాభాష తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర –బనగానపల్లె : ఈనెల 17,18,19 తేదీల్లో జిల్లా కేంద్రం నంద్యాల జరిగే రాష్ట్ర మహిళ సమైక్య మహా సభలను జయప్రదం చేయడని ఏపీ మహిళల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ సుగుణమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సుగుణమ్మ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ పనికి సమాన వేతనం, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని, గ్యాస్ రూ.500లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా సమైక్య నూతన కమిటీ ఎన్నుకోనున్నట్లు ఈ కమిటీలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు 11 మందిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో సీపీఐ నాయకులు శివయ్య, శివ బాలకృష్ణ, సుబ్బారెడ్డి, కాలింగిరి రాముడు, శివన్న, కుల్లాయి స్వామి, సుబ్బయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : మండలంలోని గ్రామాల సమగ్రాభివృద్ధికి అందరి సహకారం అవసరమని ఎంపీపీ గజ్జల రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ ఖాన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి, డ్రైనేజీ సమస్యల విషయం ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలకులు నెలలో కనీసం రెండు సార్లు తనిఖీ చేసి బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందుతుందా లేదా అని పరిశీలించాలన్నారు.గ్రామాల్లో కౌలురైతులు వ్యవసాయశాఖ అధికారులు, తహసీల్దార్‌లతో కౌలు కార్డులు పొందాలన్నారు. ఉపాధి హామీ జాబ్‌కార్డులు ఎవరికైనా లేకపోతే సంబంధిత అధికారుల ద్వారా పొంది.. పని దినాలు ద్వారా లబ్ధి పొందాలన్నారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాహసీల్దార్ హరినాథరావు

మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 9,937 ధ్రువీకరణ పత్రాలు ఆయా గ్రామాలకెళ్లి అందజేయడం జరిగిందన్నారు. ఆయా శాఖల మండలస్థాయి అధికారులు తమ శాఖల పనితీరు, పురోగతిని గురించి వివరించారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు ప్రసాద్, ఈవోఆర్డీ తాహేర్ హుస్సేన్, పంచాయతీరాజ్ ఏ.ఈ. కమాల్‌సాహెబ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాయక్, గృహనిర్మాణ ఏఈ రమణారెడ్డి, వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, వెలుగు ఏపీఎం ప్రసాద్, ఎంఈఓ శోభా వివేకవతితో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

విశాలాంధ్ర– నందికొట్కూరు : దామగట్లకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు తిరుపాలు నూతన గృహప్రవేశ వేడుకకు గురువారం ఎమ్మెల్యే ఆర్థర్ హాజరై నూతన గృహాన్ని కుటుంబీకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నూతన గృహంలో సంఘ గురువులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ, విశ్రాంతి ఎల్ఐసి అధికారి మాధవరం యేసురత్నం, వేల్పుల సంజన్న, మాధవరం రత్నం, నర్రా రాజశేఖర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పగలే వెన్నెలా..!

విశాలాంధ్ర – బనగానపల్లె: పట్టణంలోని 19 వ వార్డులో స్ట్రీట్‌లైట్ల రాత్రి సమయంలో వెలగాల్సిన లైట్లు మధ్యాహ్నం ఒంటిగంట అయిన వెలుగుతూనే ఉంటున్నాయని జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగిరి రాముడు పేర్కొన్నారు.రాముడు మాట్లాడుతూ దాదాపు పది రోజుల నుండి పగులు స్ట్రీట్ లైట్లు ఆఫ్ చేసే నాథుడే కనిపించట్లేదు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ సేవా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర – నంద్యాల : స్థానిక శ్రీనివాస సెంటర్ ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిల చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీకి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవ కేంద్రం ద్వారా ఆక్సిజన్ కన్సంట్రేటర్స్, వీల్‌చైర్లు అవసరమైన వారికి అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 25 మంది రక్తదానం చేసిన వారిని అభినందించారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వారు యువతరానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో బి.పుల్లయ్య, అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జిల్లా కో–ఆర్డినేటర్ డా.జఫరుల్లా, కర్నూలు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డా. కేజీ గోవింద రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీ, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు డీఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు వైద్యుల సూచనలు పాటించాలి

విశాలాంధ్ర–ఉయ్యాలవాడ: గర్భిణీలు వైద్యుల సూచనలు పాటించాలని వైద్యాధికారులు శివలింగమ్మ, వెంకటసుబ్బయ్యలు సూచించారు. గురువారం పెద్దయమ్మనూరు, ఉయ్యాలవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పీఎం సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 52 మంది గర్భిణీలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. 22మంది ఐరిస్కులో ఉన్నట్లు గుర్తించి పలు సూచనలు చేశారు.

ఓటర్ల జాబితా సరి చూసుకోండి

విశాలాంధ్ర –డోన్ రూరల్: ఓటర్ల జాబితా సరి చూసుకోవాలని ఆర్డీవో వెంకటరెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయనమాట్లాడుతూ ఓటర్ల జాబితాపై పలువురు రాజకీయ పార్టీలకు చెందినవారు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా వాటికి ఆర్డీవో వాటికి నివృత్తి చేశారు.సమావేశంలో డోన్,ప్యాపిలి తహసీల్దార్లు విద్యాసాగర్, చంద్రశేఖర్‌వర్మ, బేతంచర్ల డిప్యూటీ తహసీల్దార్ సత్యదీప్ రాజకీయ పారీల నాయకులు పాల్గొన్నారు.

గోస్పాడులో పల్లెకు పోదాం- ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర – నంద్యాల : నవరత్నాలు ఆంధ్రుల ప్రగతికి రథచక్రాలు అన్న నినాదంతో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి చేపట్టారు. వైసిపి ప్రభుత్వంలో గోస్పాడు మండలానికి రూ.26.82 కోట్లు సంక్షేమ పథకాల ద్వార అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్చుకోలేక కడుపు మంటతో అసత్యాలు ప్రచారం చేస్తున్నరని మండిపడ్డారు. టీడీపీ నాయకులు చంద్రబాబు మాయమాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్న ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మహిళా నాయకురాలు, ఏపీసీపీడిసి ఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి పాల్గొన్నారు.

అనాథ కు అంత్యక్రియలు

విశాలాంధ్ర–బేతంచెర్ల: మండల పరిధిలోని గోర్లగుట్ట, గోవిందిన్నే గ్రామాల సమీపంలో నారాయణ అనే సాధువు (60) జీవనం సాగిస్తూ ఒక చెట్టు కింద పడుకుని, సహజమరణం పొందాడు.మృతునికి ఎవ్వరూ లేకపోవడం, గ్రామ ప్రజలు మృతుని అంత్య క్రియలు నిర్వహించమని ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వన్నూరు భాషాను సంప్రదించగా,వన్నూరు బాష పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అంత్యక్రియలు నిర్వహించమని ఆదేశించడంతో ఆయన తనసభ్య బృందంతో, గ్రామ స్మశానం లో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ సభ్యులు, నాగేశ్వర రెడ్డి, లక్ష్మీ రాఘవ, యూసుఫ్, మాభాష, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటడిగే అర్హత టీడీపీకి ఉందా - ఎమ్మెల్యే గంగుల

విశాలాంధ్ర – చాగలమర్రి : తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలను ఓటు అడిగే దమ్ము కానీ, అర్హత కానీ ఉందా అని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం చాగలమర్రిలోని 1వ సచివాలయం వద్ద సర్పంచ్ తులసమ్మ అధ్యక్షతన ఏపీకి వైనీడ్ జగన్‌కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఇటీవల మృతి చెందిన పంచాయతీ కార్యనిర్వహణ అధికారి, మండల విస్తరణాధికారి సుదర్శన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఏర్పాటైన జగనే రాష్ట్రానికి ఎందుకు మళ్ళీ కావాలి అనే కార్యక్రమమును ఉద్దేశించి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014 ఎన్నికలలో టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేని దౌర్భాగ్యం స్థితిలో తెలుగుదేశం పార్టీ ఉందన్నారు. 2019లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా అమలుపరిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. గతంలో రైతులకు, మహిళా సాధికార సంస్థలకు రుణమాఫీ చేస్తానని అధికారం లోకి వచ్చిన

టీడీపీ మొండి చేయి చూపిన చంద్రబాబు నాయుడు కంటే, నిర్ణీత కాలాలలో రైతుల,మహిళల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజాదరణ పొందిన నాయకుడు అన్నారు. ప్రజలు ఆత్మపరిశీలన చేసుకొని ఏపీ జగన్ ఎంత అవసరమోగుర్తించుకోవాలన్నారు.వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి, జిల్లా జేసిఎస్ కన్వీనర్,షేక్ బాబూలాల్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్, మహమ్మద్ సుహేల్, మండల జేసీఎస్ కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, మండలఉపాధ్యక్షుడు మహమ్మద్‌రఫీ, చక్రం బీడి షబ్బీర్ మండల కో–ఆప్షన్ సభ్యులు, ఇబ్రహీం, వైసీపీ నాయకులు షబ్బీర్, ఐడియా బాబు,నాగేంద్ర, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, తహసీల్దారు సుభద్రమ్మ, ఎంఈఓ అనురాధ, ఏఈలు కొండా రెడ్డి, జగ్గయ్య, షఫివుల్లా, ఏఓ రంగ నేతాజీ, పలువురు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలు చేపడితే అడ్డుకుంటాం

విశాలాంధ్ర –జూపాడుబంగ్లా : మండలం లోని తంగడంచ, మండ్లెం, తర్తూరు, పారమంచాల తదితర గ్రామల చెరువుల్లో, కుంటలలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తే సీపీఐ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని జాతీయ రహదారి కాంట్రాక్టర్ల చూపు చెరువుల మట్టిపై పడిందని రైతుల పొలాలకు చెందిన మట్టిని అక్రమ మార్గంలో అమ్ముకుంటే చూస్తూ ఊరుకోమని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు హెచ్చరించారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూతర్తూరు,తంగేడంచ, మండ్లెం గ్రామాల్లోని చిన్న చెరువులు నీటి

పారుదల శాఖ పరిధిలో ఉన్న చెరువులలోమట్టిని ఏ ఇతర కాంట్రాక్ట్ లకు అమ్ముకోరాదని కొనడానికి ఎవరికి హక్కు లేదన్నారు.చెరువులో మట్టి పూడికను తీసుకోని పొలాలకు వేసుకోవడానికి రైతులకు మాత్రమే హక్కు ఉందని, వేరే ఇతర పనులకు చెరువులలో మట్టి తవ్వాకాలకు అనుమతి ఇవ్వరాదాని జిల్లా కలెక్టర్‌ని కోరుతున్నామన్నారు. రోడ్లు వేసుకోవడానికి,ఇతర పనులకి ప్రభుత్వం నుండి మట్టికి బిల్లులు తెచ్చుకుంటూ ఇక్కడ అధికారులను అడ్డుపెట్టుకొని ఉచితంగా మట్టిని ఉపయోగించుకుంటున్నారన్నారు. గ్రామాల్లో ఇళ్లు, రోడ్లుకీ మట్టి తెచ్చుకోవాలంటే చెరువు నుండి ఒక ట్రాక్టర్ మట్టికి రూ. 1000లు చెల్లించాల్సి వస్తుందన్నారు. చెరువులలో మట్టిని అమ్ముకుంటే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మండల నాయకులు వహిదూదిన్, నరసింహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు అంటే అధికారులకు అంత అలుసా..!

విశాలాంధ్ర– వెలుగోడు : రహదారి ప్రక్కన అక్రమంగా వేసుకున్న బంకులు ప్రజల కు ఇబ్బంది గా మారాయని , మలుపు వద్ద ప్రమాదాలు జరగవచ్చని తొలిగించాల్సిందిగా గత నెల 20 తేదీ స్పందనలో జిల్లా కలెక్టర్ కు గాంధీ నగర్ వాసులు పిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామున్ అధికారులకు బంకులను తొలిగించాలని అదేశాలిచ్చారు. సదరు అధికారులు నవంబర్ 3 తేదీ ఒక బంక్ కు 24 గంటల్లో తొలిగించాలని, ఆగడువులోగా మీరు తొలగించక పోతే గ్రామ పంచాయతీ సిబ్బంది చేత తొలిగిస్తామని నోటీస్ కార్యదర్శి హరిలీల, ఈవోఆర్డీ బంక్‌కు అతికించారు. గాంధీ నగర్ వాసులు మూడు బంకులకు ఫిర్యాదు ఇస్తే , ఒక్క బంక్‌కే నోటీసు ఇచ్చారు. ఇది అధికారుల పనితీరు. కలెక్టర్‌కు కాలనీ వాసులు ఫిర్యాదు చేసి 20 రోజులు అవుతుంది. అంటే అధికారులు కలెక్టర్ ఆదేశాలను భేఖాతార్ చేసినట్లే.అధికారులు నోటీసు జారీచేసి 7 రోజులు గడిచింది. అయినా చర్యలు లేవు మరి! అధికారులకు 24 గంటల గడువు పూర్తి కాలేదేమో? ఈ బంకుల కు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండటమే కారణమని, అందుకే బంకు యజమానులు లెక్క చేయడం లేదని, వారి సలహా మేరకే బంకులు వేసుకున్నారని కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. ఈ బంకుల పై కొన్ని నెలల క్రితం కూడా పంచాయతీ అధికారులకు , పిర్యాదు చేసారు.గడప గడపకు

మన ప్రభుత్వం కార్యక్రమం నకు వచ్చిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కి పిర్యాదు చేసారు.అపుడు ఫిబ్రవరి 1న కూడా నోటీస్ ఇచ్చారు. రెండు నోటీసులు ఇచ్చినా , బంక్‌లను తొలిగించము , ఇందులో తగ్గేదెలా! అంటూ మితిమీరిన విశ్వాసం తో బంకుల యజమానులు ఉన్నారు. ఒక బంక్ ను రోడ్డు మీద నుండి కదిలించాలంటే ఎవరికి దమ్ము , ధైర్యం చాలడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అటు వైపు కన్నెత్తి కూడా చూడరు , అదే సామాన్యుడి పై అయితే ఒంటి కాలి మీద వస్తారు. మరి సమస్య పరిష్కారం ఎప్పుడు జరుగుతుందనేదే ప్రశ్న ? కాలనీ వాసులు ఇక విసుగు చెంది ఆఖరి అస్త్రం గా కోర్టు కు వెళ్లే ఆలోచన లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.మరి జిల్లా కలెక్టర్ ఈ విషయం పై ఏ విధంగా స్పందిస్తారో వేచిచూద్దాం.

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుంది

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : వైసీపీ అధికారం చేపట్టాక రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. గురువారం నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం రామ చంద్ర పురంలో బాబు శ్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో అంశాలు ప్రజలకు వివరిస్తూ బాబుతో నేను కరపత్రాలు పంచిపెట్టారు. చౌడయ్య, ఎలీషాబాబు, సిద్ధి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి అండగా ఉంటాం:

తమను నమ్మి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు.

టీడీపీలో 50 కుటుంబాలు చేరిక

శిరివెళ్ల : మండల పరిధిలోని వనికందిన్నే గ్రామానికి చెందిన రామసుబ్బయ్య వారి అనుచర వర్గం సుమారు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీతీర్థం పుచ్చుకున్నారు. మండల టీడీపీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ నాయకుడు డి మురళీ అధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా టీడీపీలో చేరిన రామసుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్న చందంగా తయారైందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే సిఎం ధ్యేయం

విశాలాంధ్ర – పాములపాడు : పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి చెందడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే ఆర్థర్ తెలిపారు. మండలంలోని బానకచెర్లలో పల్లెకి పోదాం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆర్థర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను మరియు గ్రామానికి చేసిన అభివృద్ధిని ఆయన వివరించారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో ప్రతి ఇంటికి అనేక సంక్షేమ పథకాలు అందాయని ఆయన తెలిపారు మీ ఆశీర్వాదాలు జగనన్నకు ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపికృష్ణ, తహసీల్దార్ రత్నరాధిక, ఈవోఆర్డీ శ్రీనివాసులు నాయుడు, వేంపేట

సర్పంచ్ మాణిక్యమ్మ, రాష్ట్రవడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, వైసీపీ మండల నాయకులు రమణారెడ్డి,కో ఆప్షన్ నంబర్ ముర్తుజావలి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి బషీర్ అహ్మద్, నాయకులు జూటూరు మధు, మురహరి రాజన్న, ఓబుల్‌రెడ్డి, స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీలో బీసీ..

విశాలాంధ్ర –బనగానపల్లె : ఏపీ పొలిటికల్ జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి మేనిఫెస్టోపై చర్చించినట్లు టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యుడు బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్థన్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం అమరావతి- ఉండవల్లిలో నారా లోకేష్ నివాసంలో లోకేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఏపీలో రాజకీయ పరిణామాలు మరియు భవిష్యత్ కార్యాచరణ,టీడీపీ,జనసేన ఉమ్మడి మేనిఫెస్టో పైన చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు, యనమల రామకృష్ణుడు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నియమ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : మండలంలోని ఎరువుల దుకాణదారులు నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏవో కిషోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని న్యూ పావన లక్ష్మి నరసింహ ఏజెన్సీస్ దుకాణాన్ని ఏవో గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులు, ఇన్వాయిస్ లు, పిసిలు తనిఖీ చేసి అన్ని సరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. నిషేధిత పురుగుల మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకూడదని హెచ్చరించారు. రైతులకు బిల్లులు తప్పకుండా ఇవ్వాలన్నారు. అలాగే మండలంలోని అన్ని పురుగు మందులు ఎరువుల దుకాణదారులు అన్ని రిజిస్టర్లు సరిగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఎవరైనా నియమ నిబంధనలు పాటించకపోతే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర – నంద్యాల: నంద్యాల పట్టణంలోని 6వ వార్డుకు చెందిన రవి అనే వ్యక్తి లివర్ వ్యాధితో బాధపడుతూ వైద్యుల సూచనల మేరకు లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్ చేయించుకొనేందుకు అవసరమైన ఆర్థికసాయాన్ని అందించాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ పురంధర్ కుమార్‌ను సంప్రదించి, ఆయన ద్వార ఎమ్మెల్యేను కలవడం జరిగింది. ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి వెంటనే స్పందించి సీఎంఆర్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు లెటర్ అఫ్ క్రెడిట్ రూ.10లక్షలను ఆపరేషన్ కొరకు సంబంధిత స్టార్ హాస్పిటల్‌కు సిఫారసు లేఖను వారికి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్ పురందర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన బుడ్డా శైలజ

విశాలాంధ్ర– ఆత్మకూరు టౌన్: పట్టణంలోని అమ్మవారిశాలలో పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు పాలాది గణేష్ వివాహ వేడుకకు శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సతీమణి, బుడ్డా శైలజమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర– ఆళ్లగడ్డ : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అహోబిలం గ్రామ సచివాలయం నందు పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు. అందినటువంటి మొత్తం లబ్ధిదారులు మరియు వారు పొందినటువంటి ఆర్థిక లబ్ధి మరియు ఆర్థిక కేతర లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసినటువంటి డిస్ప్లే బోర్డు ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల పార్టీ ప్రెసిడెంట్ కసెట్టి నాగేశ్వరరావు, జెసిఎస్ మండల కన్వీనర్ దుర్వేసుల రామకృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ నాసారి ప్రసాద్, అహోబిలం సర్పంచ్ నాసారి వీరమ్మ, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, యాదవాడ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చాలంటూ ఖాళీ బిందెలతో..

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: నగరంలోని 19 వ వార్డు పార్థసారథి అపార్ట్మెంట్ ప్రక్కన ఉంటున్న కొట్టాలకు తాగునీటి సమస్యను తీర్చాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో నగరపాలక సంస్థ కార్యాలయ ఎదుటఆందోళన చేపట్టారు. నగర సహాయ కార్యదర్శి సి. మహేష్ అధ్యక్షతన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో తాగునీటి కోసం ఇంకా ధర్నాలు జరుగుతున్నాయంటే పాలకులకు ప్రజల పట్ల ఉన్న చిత్తశద్ధి ఏ పాటిదో అర్థమవుతుందన్నారు. పార్థసారథి అపార్ట్మెంట్ పక్కన నిరుపేదలు 80 కుటుంబాలు దాదాపుగా 20ఏళ్ల నుండి నివాసం ఉంటున్నారని, వారికి ఆధార్,రేషన్,ఓటర్ గుర్తింపు కార్డులతో పాటు కరెంటు మీటర్లు ఉన్నాయన్నారు. మున్సిపల్ అధికారులు కోర్టు ఆర్డర్ని సాకుగా చూపి పేదలకు కనీసం తాగడానికి మంచినీళ్లు సరఫరా చేయకపోవడం చాలా దుర్మార్గమన్నారు. మహిళలు ఆందోళన చేస్తున్న ప్రధాన ద్వారం వద్దకు నగర మేయర్ బి. వై. రామయ్య వచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు.తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని కొట్టాల మహిళలకు మేయర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలను మహిళలు మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. 20 ఏళ్ల నుండి ఇక్కడే నివాసం ఉంటున్నామని, రోడ్లు, మురికి కాలువలు, మరుగుదొడ్లు నిర్మించాలని, ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి కనెక్షన్ ఇవ్వాలని మేయర్ కాలనీ ప్రజలు కోరారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు బిసన్న,నల్లన్న,వైఫ్ జిల్లాఅధ్యక్షులు కే శ్రీనివాసులు, గణేష్ నగర్ శాఖ కార్యదర్శి కుమార్, రాజా, నాయకులు రామచంద్ర, మద్దిలేటి,లక్ష్మి,మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర- పెద్దకడబూరు : తాగునీటిని వదిలేటప్పుడు విద్యుత్ కోతలు ఉపసంహరించుకోవాలంటూ గురువారం పెద్దకడ బూరు లోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ గ్రామంలో సాయంత్రం పూట తాగునీటిని వదిలేటప్పుడు కరెంటు తీస్తున్నారని, అదికూడా సుమారు 2 గంటలు తీస్తున్నారని, దీంతో మహిళలు, పిల్లలు వీధుల్లో తిరగడానికి ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఇంటింటికి కొళాయి వేయనప్పుడు విద్యుత్ కోతలు ఎందుకని వారు ప్రశ్నించారు. గ్రామంలో 5 రోజులకు ఒక సారి వచ్చే తాగునీటికి విద్యుత్ కోతలు విదిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇంటింటికి కొళాయి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఎక్కడని వారన్నారు. ఎస్సీ, బీసీ కాలనీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వాటిని పరిష్కరిం చాలని గ్రామ సర్పంచ్ ఈ విషయంపై స్పందించాలని ఇంటింటికి కొళాయి వేసి తాగునీటిని సక్రమంగా అందించాలన్నారు. రోజు రోజుకు విద్యుత్ సమస్యల వల్ల రైతులు ఇబ్బందులు పడుతుంటే, సాయంత్రం వచ్చే తాగునీటి కొళాయిలకు విద్యుత్ కోతలు మానుకోవాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని లైన్ ఇన్స్పెక్టర్ రాహుపుకు, లైన్ మెన్ రమేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, సిపిఐ నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, కోతి లక్ష్మన్న, బడేసాబ్, రామాంజనేయులు, నర్సింహులు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి - సీపీఐ

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన పాత బస్టాండ్ సెంటర్లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రాముడు డిమాండ్ చేశారు.గురువారం సాయంత్రం పాత బస్టాండ్ సెంటర్లోనీ గ్రామపంచాయతీ స్థలం పరిధిలో తోపుడు బండిపై పూల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న కార్మికుడు రామాంజికి జరిగిన అన్యాయంపై ఆరా తీసేందుకు సిపిఐ పట్టణ కార్యదర్శి రాముడు అక్కడికి చేరుకున్నారు.గత కొన్ని ఏళ్లుగా గ్రామ పంచాయతీకి చెందిన షాపు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో తోపుడు బండిపై పూలవ్యాపారం చేస్తూ రామంజి తన కుటుంబాన్ని పోషిస్తున్నాడనీ, ఆయనకు ఇప్పుడు స్థలం లేదు ఇక్కడ నువ్వు వ్యాపారం చేయడానికి వీలు లేదంటే ఆయన ఎలా బతకాలని పంచాయతీ అధికారులను నిలదీశారు. ఉన్నోడికి ఒక లెక్క..లేనోడికి మరో లెక్క అనే విధంగా పంచాయతీ పాలకవర్గం నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన విమర్శించారు.తోపుడు బండిపై పూల వ్యాపారం చేసుకుని జీవనం సాగించే కార్మికుడికి అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు.కార్మికుడి కడుపు కొట్టే విధంగా పంచాయతీ అధికారులు వ్యవహరించడాన్ని సిపిఐ పార్టీ తరఫున ఖండిస్తామన్నారు. కర్నూల్ నుంచి కోడుమూరు మీదుగా పత్తికొండ, ఆలూరు,దేవనకొండ,ఆదోని, ఎమ్మిగనూరు,మంత్రాలయం తదితర మండలాలకు నిత్యం ప్రయాణికులు వేల సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తూ ఉంటారని, పాత బస్టాండ్ సెంటర్లో ప్రయాణికులకు ఎటువంటి బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు నానాఅవస్థలు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు.రోడ్డు వెడల్పు చర్యలో భాగంగా ఆర్టీసీ అధికారుల సమన్వయంతో ప్రయాణికుల సౌకర్యార్థం ఇక్కడ బస్సు షెల్టర్ నిర్మాణం చేయాలని ఆయన గ్రామపంచాయతీ అధికారులను కోరారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

విశాలాంధ్ర - ఆస్పరి : కార్మికుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, మండల కార్యదర్శి విరుపాక్షిలు విమర్శించారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐటియుసి మండల సమితి సమావేశాన్ని మండల కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి కార్మికులకు ఎటువంటి లబ్ది చేకూరలేదని సంక్షేమ బోర్డులో పెండింగ్ లో ఉన్న క్లైమూల్ కు నిధులు విడుదల చేయాలని, ఆటో హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, దేశంలో ఎక్కడా కూడా సమాన పనికి సమాన వేతనం అందడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చేత శ్రమ దోపిడీ చేయించుకుంటున్నారని ఆరోపించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మండల కమిటీ ఎన్నిక:

ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులుగా హనుమంతు, అధ్యక్షులుగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా రామాంజిని, సరోజమ్మ, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శులుగా వీరేసు, ప్రమీలమ్మ, కోశాధికారి గా ఛాయాదేవి తోపాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా 30 మందిని మండల సమితి సభ్యులుగా ఏకీగ్రంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అంగడి వీరేష్ సిపిఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, మండల కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ నాయకులు సురేష్, శ్రీను, గణేష్, శ్రీనివాసులు, రాజు, ఆంజనేయ, హుసేని, రంగన్న, రామకృష్ణ, గోపాల్, శివ, హనుమంతు, వీరభద్ర, జానకి రాముడు, గోపాల్, పరమేష్, ఉరుకుందు లు పాల్గొన్నారు.

18న జడ్పీ సర్వసభ్య సమావేశం



విశాలాంధ్ర- కర్నూలు జిల్లా పరిషత్ : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 18న ఉదయం 10:30 గంటలకు జడ్పీ సమావేశ భవనంలో జడ్పీ చైర్మన్ పాపి రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సీఈవో జి నాసర రెడ్డి తెలిపారు గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్యం వ్యవసాయం గృహ నిర్మాణ శాఖలపై సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు ఈ సమావేశానికి కర్నూలు నంద్యాల జిల్లాల కలెక్టర్లు ఉమ్మడి జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పలు కార్పొరేటర్లు చైర్మన్లు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు హాజరవుతున్నారని అన్నారు జడ్పిటిసి సభ్యులు ఎంపీపీలు హాజరు కావాలన్నారు.

హనుమప్ప సేవలు పార్టీ మరువదు

విశాలాంధ్ర -మద్దికేర : మద్దికేర మండల కేంద్రంలో డీపీపీ కళ్యాణ మండపం నందు గురువారం రాష్ట్ర సీపీఐ కార్యవర్గ కౌలు రైతు సంఘం సభ్యుడు మల్లీ బోయిన హనుమప్ప సంస్మరణ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కుల, మత, పార్టీ భేదాలు లేకుండా పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. ముందుగా నాయకులు రామచంద్రయ్య. నబి రసూల్. కొత్తపేట వెంకటేశ్వర్ రెడ్డి. నీలకం రాయుడు ధనుంజయుడు, రాజన్న యాదవ్, వలి సాహెబ్ తదితర నాయకులు సంస్మరణ సభలో హనుమప్పా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రయ్య మాట్లాడుతూ హనుమప్ప సేవలు పార్టీ మరవదు మండలంలో అతి తక్కువ కాలంలో ఎక్కువ ప్రజాదారణ పొందిన నాయకుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం, అధికార పార్టీతో అధికారులతో మమేకమై ప్రజల సమస్యల కొరకు నిరంతరం పోరాడే ధీరుడు హనుమప్ప, మండలంలో ఏపార్టీ వెలకతీయని భూములను గుర్తించి పోరాడుతూ అందరికీ ఆదర్శనీడిగా ఉన్న వ్యక్తి మన కామ్రేడ్ హనుమప్పని వారు ఈ సందర్భంగా వారు సేవలు కొనియాడారు.

కార్యక్రమంలో మండల నాయకులు అగ్రహారం నాగరాజు, కోదండరాములు, డి ఎస్ శ్రీనివాసులు, ముష్టిరు రామంజి, పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు, మండలంలోని ప్రజలు పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు.

పాఠశాలల విలీనంపై పునరాలోచించాలి

విశాలాంధ్ర -ఆస్పరి : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విలీనం ప్రక్రియపై పునరాలోచించాలని ఎస్టియు జిల్లా కార్యదర్శి నాగేంద్రప్ప అన్నారు. గురువారం మండల పరిధిలోని నగరూరు, హాలిగెర, చిగళి, చిరుమానదొడ్డి, ఆస్పరి మెయిన్ పాఠశాలలో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మురంగా చేపట్టారు. అనంతరం ఆస్పరిలోని ఎంపీపీ మెయిన్ పాఠశాలలో ఎస్టియు మండల శాఖ సమితి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్రప్ప మాట్లాడుతూ గత ఏడాది ప్రాథమిక పాఠశాల లోని 3,4,5, తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేసిందని, ఆ ప్రక్రియ పై పునః సమీక్ష చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ స్థాయిలో ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారని ఆరోపించారు. దీనివల్ల ఏకోపాధ్యాయ పాఠశాలలు గా మారి అక్కడ ఉన్న భవనాలు, ఇతర సౌకర్యాలు నిరుపయోగమైనాయని, అలాగే చాలా ఎల్ ఎఫ్ ఎం హెచ్ ఎం ఉపాధ్యాయ పోస్టులు కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్టియు నాయకులు శ్రీనివాసులు, జ్యోతి మూర్తి, లక్ష్మిపతి, నాగరాజు, హనుమన్న, విశ్వనాథ్, రంగాసింగ్, జ్యోతిలక్ష్మీ, సిద్దేశ్వరమ్మ లు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, మండల కార్యదర్శి బి రాజు, మహిళా సమాఖ్య నాయకురాలు సులోచనమ్మలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోనీ ఇంద్రజిత్తు గుప్తా కాలనీలోని మహిళలను కలుసుకొని జిల్లా మహాసభల కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం మహిళా సమైక్య నాయకురాలు సుబ్బమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏపీ మహిళా సమాఖ్య జిల్లా మహాసభలు ఈనెల 11న కర్నూలులో జరుగుతున్నాయని,మహిళా సమాఖ్య మహాసభలకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. దేశంలో పాలక ప్రభుత్వాలు మహిళలపై స్వేచ్ఛ లేని పరిపాలన కొనసాగిస్తున్నాయని, మానవత్వం లేకుండా ఎక్కడబడితే అక్కడ వారిపై అత్యాచారాలు దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. మహిళల స్థితిగతులలో మార్పులు తేవడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్నో ఏళ్లుగా దేశ, రాష్ట్రాలలో పోరాటాలు కొనసాగిస్తోందని, మహిళలకు భద్రత కల్పించే చట్టాలను తీసుకురావాలనీ కోరారు. వ్యవసాయ రంగంలో పనిచేసిన మహిళలకు కూలీలుగా గుర్తించి జాబ్ కార్డులిచ్చి వారికి పెన్షన్ సౌకర్యం కల్పించా లని, పేదలైన మహిళలకు ఇళ్ల స్థలాలిచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఆదుకోవాలన్నారు. మహాసభలకు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని,సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య,జిల్లా మహిళా సమాఖ్య ఉపాధ్యక్షులు గిడ్డమ్మ తదితరులు పాల్గొంటారనీ,మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సరోజమ్మ,రోగేమ్మ, జయలక్ష్మి,ఈశ్వరమ్మ,లక్ష్మీదేవి, హసీనా,రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తుకు మళ్లీ జగనే సీఎం కావాలి

విశాలాంధ్ర -ఆస్పరి : రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం జగన్ మోహన్రెడ్డిని మళ్లీ సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, ఎంపీపీ సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, పార్టీ మండల కన్వీనర్ పెద్దయ్యలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గ్రామ సచివాలయ కేంద్రం-1లో 'ఆంధ్రప్రదేశ్కు మళ్లీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల సమాచారం బోర్డును సర్పంచ్ మూలింటి రాధమ్మ చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ఈఓఆర్డి నరసింహారెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎంతమందికి, ఎంతమేర లబ్ధి జరిగిందో సంక్షేమ సమాచార బోర్డులో ఉన్న రూ.23.98 కోట్లు వివరాలను వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎంజగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. టీడీపీ నిర్వహిస్తున్న అబద్దపు ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలన్నారు. నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి 2024లో మళ్లీ జగన్ని సీఎంగా చేసుకునే బాధ్యత ప్రతీఒక్కరూ తీసుకోవాలని కోరారు. సచివాలయం నుండి నాయకులు ర్యాలీగా బయలుదేరి స్థానిక బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన వైసీపీ పథకాన్ని మండల కన్వీనర్ పెద్దయ్య చేతులు మీదుగా జెండాను ఆవిష్కరించారు. ఆతర్వాత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ లు ప్రకాష్, తిమ్మప్ప, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వైసీపీ నాయకులు నాయుడు, నాగన్న, ఎంపీడీవో మునెమ్మ, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్, వెలుగు సీసీలు, సచివాలయాల కన్వీనర్లు, ఉద్యోగులు, వాలంటరీలు, పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-పత్తికొండ: అసంఘటిత రంగ కార్మికులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి దివ్య పేర్కొన్నారు. గురువారం జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. కృష్ణయ్య అధ్యక్షతన అసంఘటితరంగ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి దివ్య మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులకు యూనియన్లు ఉన్నట్లుగానే అసంఘటిత కార్మికులు కూడా యూనియన్లు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రమాదవశాత్తు నష్టం వాటిల్లినట్లయితే ప్రభుత్వం నుండి తగిన పరిహారం పొందవచ్చు అన్నారు.

కార్యక్రమంలో ఎంపీడీవో కవిత, లోక్ అదాలత్ సీనియర్ క్లర్క్ రమాదేవి, ఏపీవో వెంకటేశ్వర్లు, న్యాయవాదులు మధుబాబు, కాశీవిశ్వనాథ్, దామోదరాచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నిరాదరణకు గురవుతున్న వృద్దులు, నిరుపేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు సామాజిక సేవా దృక్పథంతో ముందుకు రావలసిన అవసరం ఉందని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. నగరంలోని బుధవార పేట ఆదరణ డేకేర్ సెంటర్ లోని నిరాశ్రయులకు నిత్యావసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదరణ డే కేర్ సెంటర్ నిర్వాహకుడు రంజిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ సమాజంలో ముఖ్యంగా వృద్ధులకు సముచిత గౌరవమివ్వాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో పేదరికం శాశ్వతంగా దూరం చేయడం సాధ్యం కాకపోవచ్చు కానీ ఉడతా భక్తిగా ఎంతోకొంత వారికి సేవ చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ సొంత లాభాన్ని కొంత మానుకొని ఇతరులకు సేవ చేసేందుకు ముందుకు రావాలని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది సమాజంలోని వృద్ధులు, నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉందని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు.

దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర- హెరాలగుంద : హెరాలగుంద గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని గ్రామ కార్యదర్శి రాజ శేఖర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు సచివాలయం 1 గురువారం సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతనలో గ్రామ సభ జరిగింది.వైసీపీ నాయకులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తాం

విశాలాంధ్ర- హెరాలగుంద : మండలంలోని మట్టి లింగదహల్లిలో గురువారం కొత్త మంచినీటి బోరుకు సర్పంచ్ కురువ సుధాకర్ పూజలు చేసి ప్రారంభించారు. సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలోని లక్ష్మమ్మ గుడి వద్ద మంచి నీటి బోరు వేశామని తద్వారా ప్రజలకు వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తామన్నారు. మంచినీటి బోరును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంచినీటి బోరు వల్ల ప్రజలకు అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కురువ తిక్కన్న చాకలి లక్ష్మన్న గొల్ల రామాంజిని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform public at large that our Corporation (A.P.S.F.C.) has sanctioned a Term Loan of **Rs.30.00 lakhs** to Dr **M.Ramanjaneyulu** on the security below mentioned property by depositing under mentioned title deeds with the Corporation for creation of equitable mortgage.

DETAILS OF PROPERTY

RCC building D.No. 81/172-B-2 together with land admeasuring 182.68 Sq.yds covered by Plot No.30 in Survey No. 554/1A, Sri Ramachandra Nagarn Kalluru (Village, Mandal & SRO), Kurnool Municipal Corporation and Kurnool District. This property is owned by Smt.Kakani Jyothi W/o Dr M.Ramanjaneyulu, D.No. 164/64, S.Nagappa Street, Kurnool vide Regd. Sale deed dated 09.07.2008 Doc. No.4240/2008.

The General Public / Financial Institutions / Banks are hereby informed that anyone having any objection by claiming any title, right, charge, claim whatsoever over the above properties, they may kindly intimate the undersigned in writing within seven days from the date of publication of this notice. Otherwise this property is taken as mortgage as clear title and subsequent objection will not be entertained and the Corporation is not binding for the same

Sd/- BRANCH MANAGER
A.P. State Financial Corporation
B-Camp, Birla Guest House, Kurnool.

Place: Kurnool
Date: 10.11.2023

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE KURNOOL
IA 35/2023 or 154/2023

Medum.Vijay babu ....Petitioner
m/s Parimala Agencies rep, by
(1)B.Sarath babu ...... respondent
s/o subramanyam,Hindhu,bussiness ,a/a 38 ys , shop no.3, mayuri heights,king market ,kurnool.
(2)Athluri.vinay kumar ...... respondent
s/o rama swamy,38ys,Hindu,buss iness,H.No, 51-14-7A,Bellary Road,kurnool
(3)Althluri.Vijay Kumar ...... respondent
s/o Rama swamy,40ys,Hindu ,business ,H.No. 56-10F, Kondayya gate,kurnool

Notice to 2nd Respodent

[illegible]

(BY ORDER OF THE COURT)

వాయిదా : 6-12-2023

T.Eswar babu
Advacate for Petitioner

మహారాజశ్రీ కర్నూలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
E.P.NO.42/2023 In O.S.NO. 8/2023.

[illegible]

Schedule : Kurnool division,sub-division Kurnool municipal corporation, kallur grama panchayat, kallur village in sy.no. 328/1A, 328/1C, 328/2C, 387/3. Land pyki, total extent AC.0.04 3/4 cents. Or 38 sq.yards and bounced as :

East : Land of SAP camp. West remaining land of Soumy Shetty Padmavati, North : place of Somisetty sreenivasulu. South : place of Somisetty Padmavathi.

Measurments : Ist Item : East-west: 57 feet or 17.3736 mtrs. North-South : 30 feet or 9.1440 mtrs.

2nd Item : Eastern Side: North-South: 14 feet or 4.2672 mtrs. western side : North-South : 57 feet or 17.3736 mtrs.

Northern side : East-West: 57 feet or 17.3736 mtrs. Southern Side: East-west 57 feet or 17.3736 mtrs.

Total Extent: 2109 SFt or 234.33 Sq yards.

Approxmate value : Rs. 2,00,000 |- Ameena Value : Rs.60,00,000 ||-

కోర్టువారి ఉత్తర్వు మేరకు.

T . ఈశ్వర్ బాబు
D.HY తరం అడ్వకేటు,కర్నూలు.

ADONI MUNICIPALITY
e-Procurement Tender Notice

Roc.No.25/2023-24-E1 Dated :08-11-2023

Invite Tender Notice under General funds

Down loding Start date and Time	:	09 - 11 - 2023 @ 10.00 AM
Down loding End date and Time	:	13 - 11 - 2023 @ 3.00 PM

For further details the tenderer may visit e-procurement plateform on **WWW.tender.apeprocurement.gov.in.** or Cell No.9849906650

COMMISSIONER
ADONI MUNICIPALITY.